జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీతక్క





2లో..


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 221
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
జూన్ 02, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## అవతరణ రోజు విషాదం

### చెరువులో మునిగి ఇద్దరి మృతి

నడికూడా మండలం రాయపర్తి గ్రామంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ రోజే అపశృతి జరిగింది. అందరూ అవతరణ వేడుకలను సంబురంగా జరుపుకుంటుంటే చేపలు పట్టడానికి చెరువుకు వెళ్లిన ఇద్దరికి వల చుట్టుకోవడంతో ఊపిరి ఆడక అక్కడికక్కడే మృత్యు వాత పడిన సంఘటన ఆ గ్రామంలో విషాద ఛాయలను నింపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి గ్రామానికి చెందిన కూరాకుల సురేందర్ (45), వీర్ల హర్షిత్ కుమార్ (12) సోమవారం గ్రామంలోని చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. మత్స్య కార కుటుంబాలకు చెందిన వీరు దురదృష్ట వశాత్తు చేపలు పట్టాల్సిన వలలు వారికే చుట్టుకోవడంతో చెరువులో మునిగి ఇద్దరు అకాల మరణం పొందారు. అయితే సురేందర్ కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. హర్షిత్ కుమార్ తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం మరణించడంతో తల్లితో ఉంటూ ఇంటికి పోషనకు బంధువులతో కలిసి చేపల వేటకు వెళ్లుంటాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సురేందర్, హర్షిత్ కుమార్ మృతి చెందడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరి మృతదేహాలను బయటికీ తీసి పోస్టు మార్టం పంపించారు.

– వరంగల్ వాయిస్, నడికూడ

## విజన్ 2047తో.. ముందుకు



- ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చడమే లక్ష్యం
- పేదల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం
- జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాల్గొన్న కలెక్టర్, పలువురు ఎమ్మెల్యేలు
- అమర వీరుల స్థూపం వద్ద ఘన నివాళులు
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

తెలంగాణ రైజింగ్–2047 విజన్ తో ముందుకు సాగుతున్నట్లు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్ మెంట్, పారదర్శక సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీతలాంటిదన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తోందన్నారు. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

– వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు2లో..



8లో..

## ఆవిర్భావంలో అపశృతి

- బాహాబాహికి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు
- ర్యాలీ నిర్వహించే విషయంలో తోపులాట
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



2లో..

## తెలంగాణ స్వప్నం నెరవేర్చిన సోనియా..

అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, జూన్ 02, 2025

# విజన్ 2047తో .. ముందుకు

- ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చడమే లక్ష్యం
- పేదల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం
- జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాల్గొన్న కలెక్టర్, పలువురు ఎమ్మెల్యేలు
- అమర వీరుల స్థూపం వద్ద ఘన నివాళులు
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదంతో మనం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలం దాటిపోయింది. డిసెంబర్ 7, 2023న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు మనం రెండో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల తక్షణ



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో హసన్ పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన

పరిష్కారానికి యువత, మహిళలు, రైతుల ఆశలు నెరవేర్చడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ వచ్చాం. అదే సందర్భంలో అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి పలు కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేము పాలకులం కాదు.. సేవకులమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేము ప్రమాణస్వీకారం చేసిన నాడే చెప్పామన్నారు. నాటి నుంచీ నేటివరకూ అదేమాటకు మేము కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజాశ్రేయస్సే ప్రథమ కర్తవ్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నామన్నారు.

## పురోగతి ఏది..?

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రతిరూపంగా 'తెలంగాణ తల్లి' నిలువెత్తు విగ్రహాన్నిరాష్ట్రానికి గుండెకాయవంటి సచివాలయంలో ఆవిష్కరించుకున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. హైదరాబాద్ కోటీలోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయడంతో పాటు కీర్తిశేషులైన అనేక మంది ప్రముఖులను స్మరించుకునే నిర్ణయాలు తీసుకున్నామన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత గత దశాబ్ద కాలంలో రాష్ట్రం ఆశించిన పురోభివృద్ధి సాధించలేదన్నారు. పైగా సంక్షేమం సన్నగిల్లిందన్నారు. రాష్ట్రం అప్పులపాలైంది.. రాష్ట్ర రుణం దాదాపు పది రెట్లు పెరిగిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఏడాదిన్నర క్రితం మన ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో పారదర్శక పాలన సాగించాలన్న మా సంకల్పానికి అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శాసన సభ వేదికగా శ్వేతపత్రం సమర్పించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లలో విధ్వంసమైన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను క్రమక్రమంగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు.

## రైజింగ్-2047..

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనేకాకుండా ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు, ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటు చేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎంఎల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కళాకారులకు అండగా ఉంటాం..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భాగా ఖిలా వరంగల్ లో నిర్వహించిన వేడుకల్లో తమ నృత్యాలతో ఆకట్టుకున్న చిన్నారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. కాకతీయ నృత్య కళాక్షేత్రంలో శిక్షణ పొందిన ఎంతో మంది మంచి కళాకారిణులుగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. కళాకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నృత్య కళాక్షేత్రం డైరెక్టర్ డాక్టర్ వెంపటి శ్రావణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ స్వప్నం నెరవేర్చిన సోనియా..

### అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కొనియాడారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం, అలుపెరగని పోరాటాలతో సాధించిన విజయం ప్రత్యేక తెలంగాణ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను తీర్చిన తసోనియా గాంధీకి ఇక్కడి ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. కవులు, కళాకారులు, ఉద్యమకారులను గౌరవించుకుంటూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు.



## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీతక్క

**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఏఆర్ అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కారన్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రజాపాలన

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడి తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని ప్రధాన అంశాలపై బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి ఆర్థిక అభివృద్ధితో పాటుగా అదేవిధంగా తెలంగాణ రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కేసీఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంముందుకెళ్తుందన్నారు.

## తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కరువైందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ కొత్తవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశ ఉద్యమాలలో వందలాది యువకిశోరాలు ప్రాణాలర్పించారని వారి త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. స్వ రాష్ట్రంలో ప్రజలందరి సమస్యలు పరిష్కారం అవుతాయని సామాజిక న్యాయం లభిస్తుందని ఆశిస్తే నిరాశే మిగిలింది అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి విలయ తాండవ మాడుతున్నదని, ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలుపరచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సామాజిక న్యాయం నేటికీ అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. త్యాగాలు చేసింది ఒకరైతే, భోగాలు అనుభవించేది మరొకరు ఈ దుర్మార్గపు విధానం ఇంకెంతకాలం కొనసాగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలంతా చైతన్యంతో సంఘటితమై రాజ్యాధికారం కోసం, సకల జనులకు సామాజిక న్యాయం సాధించే దాక అమరవీరులందించిన స్ఫూర్తితో పోరాడేందుకు ప్రతిన బూనాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. సామల రవి, ఎండీ అక్బర్, లింగ బత్తిని శంకర్, తాటిపాముల నరసయ్య, ఆడెపు దేవేందర్, రాజేంద్ర చారి, జహంగీర్, హఫీజ్, సుమన్, రమాదేవి, పుణ్యవతి, రమ, రజిత, రాధ, జ్యోతి, ప్రమీల, సంధ్య , రాణి పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో..

**వరంగల్ వాయిస్, కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అప్పటి పార్లమెంటు సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి క్రియాశీల పాత్రను గుర్తు చేశారు. అలాగే, తెలంగాణ ప్రజల పట్ల మమకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ఉదారతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, మిల్కూరి శ్రీనివాస్, అనిల్ రెడ్డి, ఆకిన పెల్లి భిక్షపతి, కిత్తే విజేందర్, చకలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి, నిగ్గుల లింగయ్య, యాకోబు పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, బొల్లం రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పుల్లూరి శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, చెరుపెల్లి రామచంద్రం, విష్ణుదాసు వంశీధర్ రావు, నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య, కొండ తిరుపతి, పల్లె సమ్మిరెడ్డి, అన్నార్ అశోక్, జి. మసన చంద్రశేఖర్, గూడూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పరకాల వ్యవసాయ మార్కెట్‌లో..



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మార్కెట్ డైరెక్టర్స్ దాసరి భిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, భోగం కమల, నల్లెల కుమారస్వామి, పెండ్యాల కుమారస్వామి, ఎండీ రంజాన్, వైద్యుల వెంకటరాజిరెడ్డి, శానం కుమారస్వామి, గాదె విజయ్, బుడిమే రాజయ్య, మలకపేట శ్రీ భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబీర్ మహేందర్, శ్రీ కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, పరకాల మండల పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆర్డీఓ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి మార్కెట్ కార్యదర్శి, సిబ్బంది రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ తోట యూపీహెచ్‌సీలో..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** స్థానిక ఎస్ఆర్ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సోమవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరుల త్యాగాలను స్మర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని డాక్టర్ అనిత ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు గుడికందుల వాణి, మేకల మంజుల, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రసన్న, ఫార్మసీ ఆఫీసర్ అంజి యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక, రామ రాజేష్ ఖన్నా , గూడెపు ప్రభాకర్, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## మల్హార్ మండలంలో..



**వరంగల్ వాయిస్,మల్హార్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ రవి కుమార్ జెండా ఆవిష్కరించారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు జెండా ఆవిష్కరణ చేశారు.

## నడికూడ మండలంలో..



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్నిపురస్కరించుకొని సోమవారం నడికూడ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గజ్జెల విమల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హల్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పమని ఆలేరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యుడు కడియం శ్రీహరి, గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబులతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రైజింగ్ –2047 విజన్ లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా అధిక ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. అనంతరం పలు శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని, వారిని ఎంతగానో అభినందించారు. తదనంతరం జిల్లాకు నూతనంగా కేటాయించిన అగ్నిమాపక యంత్రాన్ని ముఖ్య అతిథి ఆరంభించి, తానే స్వయంగా బండిని నడిపించారు. తదనంతరం జిల్లా చరిత్రపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్:** రామన్నపేటలోని డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవంను పురస్కరించుకొని కాశిబుగ్గలోని సొసైటీ కాలనీలో నివసిస్తున్న ప్రముఖ జ్యోతిష్యుడు పాషికంటి వాసుదేవ్ ను, ఆయన భార్య సరోజనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నా జీవితంలో ప్రతి కీలక సమయంలో నాకు మద్దతుగా నిలిచిన వారు వీరు. తల్లిదండ్రులా నన్ను ప్రోత్సహించి, 'నేనున్నాను' అనే ధైర్యాన్ని కలిగించి ఈ స్థాయికి నడిపించారు. వారి పట్ల కృతజ్ఞతగా ఈ చిన్నగానైనా సన్మానం చేస్తున్నాను," అని తెలిపారు. వారి ఆయురారోగ్యాలతో నిండైన శతాయుష్షుతో జీవించాలని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వేడుకలో ట్రస్టీ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో పాటు ఆర్గనైజర్లు శ్రవణ్, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# రంయ్యాల శ్రీధరాచార్యులకు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ వ్యాఖ్యాత, గాయకులు రంయ్యాల శ్రీధరాచార్యులను వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోని సెంట్ మేరి హైస్కూల్ సత్కరించింది. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సందర్భంలో రంయ్యాల శ్రీధరాచార్యులను సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ రవీంద్ర విచ్చేసి పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్లు షిబు పాల్, వేముల రమేష్ ,వెంకట్ రెడ్డి, రవీన, సోమన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. చక్కని మాటలతో, పాటలతో శ్రీధరాచార్యులు సమావేశం లో పాల్గొన్న పూర్వ విద్యార్థుల ను,అతిథులను అహ్లాదపరిచారు.

# కాశిబుగ్గ బావికి రానున్న పూర్వవైభవం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గ 20వ డివిజన్ లో గల కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్నటువంటి కాశిబుగ్గ బావికి పూర్వ వైభవం తెచ్చేందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంబి సాంబరాజు మంత్రి కొండా సురేఖను కలిసి బావిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ తప్పకుండా నిధులు ఇస్తామని చెప్పినట్లు అంబి సాంబరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్తంభ, శిఖర యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డితో కలిసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ జిల్లా సుసంపన్న చరిత్ర ఫొటో గ్యాలరీ

**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (టీజీఓ) జనగామ శాఖ రూపొందించిన "జనగామ సుసంపన్న చరిత్ర ఫొటో గ్యాలరీ" సోమవారం ఉదయం అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 10:00గంటలకు జనగామ ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసుల కాంప్లెక్స్‌లోని మీడియా సెంటర్‌లో నిర్వహించారు. ఈ గ్యాలరీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ప్రభుత్వ విప్ బీర్ల ఇలయ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా ప్రారంభించి సందర్శించారు. ఈ ఫొటో గ్యాలరీ జిల్లా కలెక్టర్ ఆలోచనకు ప్రతిరూపంగా టీజీఓ జనగామ బృందం రూపొందించింది. ఇందులో 2025-26 డైరీ / హ్యాండ్‌బుక్ కోసం సిద్ధం చేసిన ఆకర్షణీయ చిత్రాలను ప్రదర్శించారు. గ్యాలరీలో జిల్లా చారిత్రక, సాంస్కృతిక వారసత్వం, ప్రముఖ వ్యక్తుల విశేషాలు, జిల్లా ప్రొఫైల్ చూపిస్తూ, జనగామ ప్రత్యేకతను ప్రతిబింబించే దృశ్య కథనం అందించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాసు, ఇతర సభ్యులు, జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు, పలువురు అతిథులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును విజయవంతంగా



నిర్వహించిన టీజీఓ జనగామ బృందానికి జిల్లా కలెక్టర్, బీర్ల ఇలయ్య, కడియం శ్రీహరి అభినందనలు తెలియజేశారు. వారి అంకితభావం, సృజనాత్మకత ప్రశంసనీయం అన్నారు. ఈ గ్యాలరీ భవిష్యత్తు తరాల కోసం జిల్లా వారసత్వాన్ని నిలిపే ప్రేరణాత్మక వేదికగా నిలుస్తుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతటితోనే కాకుండా, ఈ చరిత్రాత్మక చిత్ర గ్యాలరీపై తమ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వాలనుకునే వారు వాట్సాప్ ద్వారా సందేశం పంపవచ్చు లేదా సెల్ నంబర్‌కు కాల్ చేయవచ్చని టీజీఓ అధ్యక్షుడు శ్రీనివాసు తెలిపారు.

# గంద వెంకన్న ప్రమాణ స్వీకారం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాలఎరువులు పురుగు మందులు, విత్తనాల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పరకాల ఫర్టిలైజర్స్ మాజీ అధ్యక్షుడు సూర్యదేవర సదానందం అధ్యక్షతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ, కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సూర్యదేవర సదానందం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాలువాలతో సత్కరించి బొకే అందించి నూతన కమిటీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన డీలర్ మహాశయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని బాధ్యతాయుతంగా నాకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానన్నారు. నాతోటి వ్యాపారస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జిల్లా కమిటీకి పరకాల అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు, వ్యాపారస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక ఫీజులు వసూలు చేసే స్కూళ్లపై చర్యలేవీ..?



**వరంగల్ వాయిస్, వరంగల్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రాంత కార్య సమితి సభ్యుడు ఆరెపల్లి సుజిత్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం-2009 (ఆర్టీఈ) ను ఉల్లంఘిస్తూ అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయనీ, పుస్తకాలు, యూనిఫార్ములు తప్పనిసరిగా అమ్ముతూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయనీ ఆరోపించారు. ఇలాంటి అక్రమాలకు డీఈవో, ఎంఈఓలు కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కు అయి తోడ్పాటు అందిస్తున్నాయని ఆరోపించారు. అనుమతులు లేని స్కూళ్లు 'టెక్నో' వంటి పేర్లతో నడుస్తున్నా నిద్ర మత్తులో అధికారులు ఉన్నారని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చే కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, వెంటనే అలాంటి స్కూళ్లను గుర్తించి మూసివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంలో అధికారుల బాధ్యత ఉందని, ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగర కార్యదర్శి తాళ్లపల్లి అరుణ్, జోనల్ ఇంచార్జి దూళిపూడి హరిచరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులే మార్కెట్లకు పునాది



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని, ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. దడ్వాయి, హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు, వారు అడిగిన వాటికి, అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కుస్తీ, దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సెక్రెటరీ, హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు, కాటన్ మిల్ అసోసియేషన్, మాజీ అధ్యక్షులు, జమ్మికుంట పట్టణ, మండల నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.అలాగే, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తెలంగాణ ఇచ్చింది సోనియా.. తెచ్చింది కాంగ్రెస్ పార్టీ

**● ఏఐసీసీ సభ్యుడు, కాంగ్రెస్ నేత బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రేటర్ వరం గల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న హాజరయ్యారు. వారు జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ సాధనలో కీలకపాత్ర పోషించిన సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల ఆశయాల్ని నెరవేర్చిన సోనియాగాంధీ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళులు అర్పించారు. అలాగే, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని, ఇది రాష్ట్రాన్ని పుష్కరకాల అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, యువజన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికాంభ మనోవికాస కేంద్రం ప్రతినిధులు రాంలీలా, కళ్యాన్, యువజన కాంగ్రెస్ నాయకులు కౌటిల్ రెడ్డి, తుమ్మటి బుచ్చి రాజు, డివిజన్ అధ్యక్షులు శోభన, బోయిన కుమార్ యాదవ్, అలాగే బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్, లేబర్ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మల్లికాంభ మనోవికాస కేంద్ర ఉపాధ్యాయులు, సంరక్షకులు పాల్గొన్నారు.

## 40వ డివిజన్‌లో ..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 40వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సుఖంగా జీవించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. డీకే నగర్, ఉర్సు దర్గా ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ "ప్రజల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అసంతృప్తి పెరిగిపోతోంది. కేసీఆర్ మళ్లీ సీఎం బాధ్యతలు తీసుకునే రోజు కోసం ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించి విజయవంతంగా అమలు చేశారని, అందుకే ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని రవి పేర్కొన్నారు. కానీ, నేటి సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సంక్షేమాన్ని విస్మరించి, గతంలో అమలు చేసిన పథకాల పేర్లను మారుస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తున్నారని విమర్శించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ నేతృత్వంలో చెట్లొల్ల గడ్డ వద్ద, డీకే నగర్‌లో కుండె రాజులు బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనం కుమార్, మరుపల్ల గౌతమ్, గజ్జి సాంబయ్య, కొలుపుల చంద్రకళ, ఎండి వహీదా, కల్యాణపు వెంకటేశ్వర్లు, ఎండి మునీరుద్దీన్, చీర రమేష్, చింతపట్ల ప్రశాంత్, తౌటం నరసింహ, మంద నవీన్, వేల్పుగొండ నరసింహ, కుండె క్రాంతి, నరిగె సదానందం, చీర రాజమౌళి, సాయినాథ్, అమీర్, వంగరి సర్వేశం, చీర కవిత దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల స్మృతిలో రాష్ట్రంలో ప్రజాపాలన

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా పురోగతి చెందుతుందని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలలో పాటు పర్యావరణంలో ప్రపంచం తెలంగాణ వైపు చూస్తుందని కొనియాడారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, చిందం రవి, మసికే కుమార్, సాధు నాగరాజు, మరపెల్లి రాజేందర్, బాసని రవి, వరదరాజు, ప్రపంచ రెడ్డి, లడే రాజ్ కుమార్, పత్తి శీను, సుదర్శన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

**● ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రు నాయక్**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ భారత దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైజింగ్-2047 విజన్ ఆత్మ గౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి 25ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆదర్శ పాఠశాలల నిర్మాణం చేపట్టి పాఠశాలల అభివృద్ధికి విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చైతన్యం కల్పించేందుకు జిల్లాలో బ్యాంకుల ద్వారా 625 కోట్ల ఋణాలు అందించామని, యువతకు మొదటి ఏడాదిలోనే 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, 3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి ప్రైవేట్ రంగంలో నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్.మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రంనాధ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మ చారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంపై తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీపీఐ జిల్లా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తొలుత హనుమకొండ అదాలత్ సెంటర్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదకొండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, సంఘాలను ఉద్యమకారులను గుర్తించాలన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని, ఉద్యమ కాలంలో తెలంగాణ కోసం అమరులైన ఉద్యమ కారుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గడిచిన పదేళ్లలో అప్పటి ప్రభుత్వం ఉద్యమ కారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, ఎన్ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎదునూరి వెంకటరాజం, మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, ఎం.ఉదయ్ కుమార్, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, దామెర సుదర్శన్, కండె నర్సయ్య, లకవత్ లక్ష్మీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీఓ భవన్ లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** స్థానిక అలంకార్ జంక్షన్ టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ జిల్లాలోని ఉద్యోగులందరికీ, అధికారులకు , ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఎన్జీవో యూనియన్ కీలకపాత్ర పోషించిందని, ఉద్యోగాలను పణంగా పెట్టి సకల జనుల సమ్మెలో పాల్గొన్నామని, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికేల రాజేష్ , గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘ నాయకులు రామునాయక్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా బాధ్యులు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, ప్రసాద్, కృష్ణ,రాజు, శ్రీనివాస్, రమేష్,హమీద్,ప్రణయ్,రాజీవ్, అనూప్, సిద్ధు, మహబూబ్, రఫీ, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్ దామెర :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్నిపురస్కరించుకొని సోమవారం రోజున దామెర మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గుమ్మడి కల్పన, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రంగాచారి, ఏపీవో శారద, సతీష్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

6
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, జూన్ 02, 2025

# బీజేపీ నూతన కమిటీ ఎన్నిక

**వరంగల్ వాయిస్, పరకాల:** పరకాల అర్బన్ (పట్టణ) మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నూతన కమిటీని పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ సోమవారం ప్రకటించారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా నాగెల్లి రంజిత్, మిడిదొడ్డి నరేష్, కుక్కల సునంద, సూర్యదేవర సదానందం, ప్రధాన కార్యదర్శులుగా సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, కార్యదర్శులుగా పచ్చిక శంతన్ రెడ్డి, ధార్న సునీల్ కుమార్, దంచనాదుల కిరణ్ కుమార్, బాసాని హేమలత, కోశాధికారిగా పావుశెట్టి సునీత, కమిటీ సభ్యులుగా వనం రాజేందర్, గాజర్ల సదానందం, వీరగంటి మహేందర్, కొక్కిరాల సంపత్ రావు, గోనెల నరసింహ, దునికెని కిరణ్ కుమార్, కందుకూరి గిరి ప్రసాద్, చిలుక ప్రశాంత్, బెజ్జంకి కరుణాకర్, కాగితపు చంద్రమోహన్, బూర వెంకటేశ్వర్లు, బండి రాజు ముదిరాజ్, నాగెల్లి భరత్, జనగాని రాజు గౌడ్, పెండల సుధాకర్ ముదిరాజ్, ఆకుల లక్ష్మీపతి, సంగా ప్రభాకర్, గొలుసుల అశోక్, పెండెల సురేష్, మల్లా మహేందర్, కల్లెట్ల విక్రం, మామిడి మహేందర్, కుంటమల్ల లక్ష్మణ్, ఆడప వెంకటేశ్వర్లు పటేల్, కోడల కృష్ణ చైతన్య, ధామ స్రవంతి, దేవ సంతోష్, ఆలేటి రాజేష్, రాజ్ పురోహిత్ మహేందర్, ఏకు సంధ్య, రేణుక, గాజుల తిరుమల, చిదిరిక స్వర్ణలత, లక్కం శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. పార్టీ అభివృద్ధికి సేవలందించేందుకు నూతనంగా నియమితులైన ఈ కమిటీ సభ్యులందరికీ అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖలీల్ ను సన్మానించిన వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మే 25న రజోత్సవ సభకు పాదయాత్ర చేసిన పదో డివిజన్ అధ్యక్షుడు ఖలీల్ ను సోమవారం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్, 58వ డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, 47వ డివిజన్ అధ్యక్షుడు కనకరాజు, 62వ డివిజన్ అధ్యక్షుడు శివకుమార్, 63వ డివిజన్ అధ్యక్షుడు రంజిత్, ఏడవ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దామెర బీజేపీ మండల కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, దామెర :** భారతీయ జనతా పార్టీ దామెర మండల శాఖ పూర్తిస్థాయి మండల కమిటీని మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా గండు ముఖేష్, సూర చందర్, ఉపాధ్యక్షులుగా పాలకుర్తి శ్రీలత, చిలువేరు చంద్ర కిరణ్, పెంచాల జగన్, దాంసానీ మనోజ్ రెడ్డి, కార్యదర్శులుగా మెరుగు శ్రీనివాస్, కొట్టే రాజు, మాందాటి ఈశ్వరమ్మ, ఐతే శ్రీలత, కోశాధికారిగా బత్తుల నాగేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ దామెర మండల గ్రామాలలో బీజేపీ భావజాలాన్ని వ్యాపింపజేసేందుకు ఈ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సమన్వయంతో పార్టీని నియోజకవర్గంలో బలపరిచి, ప్రజల్లో అభిమానం పెంచడమే ప్రధాన లక్ష్యమన్నారు. "ప్రతి కార్యకర్త తమ వంతు బాధ్యతగా పని చేస్తూ గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించాలన్నారు. నూతనంగా నియమితులైన సభ్యులకు మండల అధ్యక్షుడు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# కానిస్టేబుల్ అప్పని వెంకటేశ్వర్లకు ఉత్కృష్ట సేవ పతకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్కృష్ట సేవా పతకాన్ని మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అప్పని వెంకటేశ్వర్లు అందుకున్నారు.

# క్రైస్తవుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు

- ఎన్నికల హామీ నెరవేర్చిన ప్రభుత్వం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన వరంగల్ పశ్చిమ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య హాజయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజల సమస్యల పరిష్కారినికి పాటు పడుతున్నామన్నారు. క్రైస్తవుల సోదరుల సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, మీరిచ్చిన గెలుపులో మీకోసం శ్రమించడం గొప్ప అవకాశమని తెలిపారు. గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండో అతిపెద్ద నగరమైన త్రినగరిలో అన్ని కులాలకు, మతాలకు సమానంగా అభివృద్ధి ఫలాలను అందిస్తామన్నారు. సమిష్టి కృషి ఫలితమే 3 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించడమని పేర్కొన్నారు. మడికొండలో స్థలం కేటాయింపుకు స్థానిక శాసన సభ్యుడి కృషి ఉందన, ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు,ఎంపీ ప్రభుత్వం అందజేసిన 3 ఎకరాల జీఓ కాపీని చర్చి పెద్దలకు, సంఘ కాపరులకు అందజేశారు. తమ మత విశ్వాసుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన సందర్భంగా సంఘపెద్దలు,కాపరులు ఎమ్మెల్యేలను సన్మానించుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్, రామ కృష్ణ , డిన్న, అనిల్ కుమార్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యానికి ఆయువు పోసిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం మండల పరిషత కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేసిన అంబేద్కర్ యువజన సంఘ నాయకులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణ, ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ వీరం సునంద సుధాకర్ రెడ్,డి అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు బరుపట్ల కిరీటి, మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, మాజీ జడ్పీటీసీ కక్కర్ల రాధిక రాజు, మంద రవి, మాజీ సర్పంచ్ నాగలి సామ్యుల్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, ముధమ కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు తనుగుల సందీప్, వివిధ గ్రామాలకు కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

# ఒగ్లాపూర్ గ్రామంలో..



**వరంగల్ వాయిస్, దామెర :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్నిపురస్కరించుకొని సోమవారం దామెర మండల ఒగ్లాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి బాయి, సీఏ సుజాత, ఆశా వర్కర్ రజిత, గ్రామస్తులు కిరణ్, క్రాంతికుమార్, కిన్నెర రమేష్, దయాకర్, గ్రామ సిబ్బంది రమేష్, సబిత, చేరాలు పాల్గొన్నారు.

# 3 నుంచి 13 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

**వరంగల్ వాయిస్, గణపురం:** మండలంలోని 9 రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 3 నుంచి 13 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ ఎం.సత్యనారాయణ స్వామి ఒక ప్రకటనలు తెలిపారు. 3న బుద్ధారం, 4న బుర్రకాయల గూడెం, 5న చెల్పూరు, 6న ధర్మారావుపేట, 9న గణపురం, 10న కరకపల్లి, 11న కొండాపురం, 12న మైలారం, 13న తూపురం రెవెన్యూ గ్రామాల్లో భూభారతి సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ భూ సమస్యలపై ఆధారిత పత్రాలతో తమ రెవెన్యూ గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సులో సమర్పించి పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య




**వరంగల్ వాయిస్, ఏటూరునాగారం :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం బడిబాట – ప్రచార జాత కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రేవుల ప్రధానోపాధ్యాయులు వంగ పాపయ్య జెండా ఊపి ప్రారంభించారు. బడిబాట ప్రచార జాత కార్యక్రమం కన్నాయిగూడెం మండలంలో గుర్రేవుల, కన్నాయిగూడెం, రాజన్నపేట, లక్ష్మీపురం, దేవాదుల, తుపాకుల గూడెం, ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, చింతగూడెం, సింగారం, ఏటూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ములుగు జిల్లా అధ్యక్షుడు పోడెం సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నార. ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, సుశిక్షితులైన, అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, డిజిటల్ క్లాసులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, బట్టలు, నోట్ బుక్స్ ప్రభుత్వమే పంపిణీ చేస్తున్నాయన్నారు. మధ్యాహ్నం భోజనం కూడా లభిస్తుందని కాబట్టి, పిల్లల తల్లిదండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనేది ఉపాధ్యాయుల హక్కులకే కాకుండా ప్రభుత్వ పాఠశాల సంక్షేమానికి కూడా పనిచేస్తుందని. తల్లిదండ్రులు, మేధావులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల ప్రధాన కార్యదర్శి వంగ పాపయ్య, ఉపాధ్యాయులు వి.శ్యాంసుందర్, వి.వేణు, ఆర్.రవీందర్, డి.శివరామకృష్ణ, సి.సాగర్, డి.శివరామకృష్ణ, ఏ.కుమార్, ఎస్.రమేష్, సీహెచ్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మీ నెగెటివ్ ప్రచారం నా సినిమాను ఆపలేవు




## నటుడు ధనుష్ ఆవేశ పూరతి స్పీచ్

కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ . ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర'. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటు–న్నారు. మీరెంత నెగెటివి ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారని ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు. ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదని తెలిపారు. ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ధనుష్ దర్శకత్వంలో నటించాలనుందని నాగార్జున అన్నారు. అతను గొప్ప నటు–డని ప్రశంసించారు. ఇంత గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉందని రష్మిక తెలిపారు. ఈ కథ తనకెంతో నచ్చిందన్నారు.



# వాటికి నేను దూరం: మృణాల్

మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షలోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్న నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.

# కాలానుగుణంగా నటులు మారాల్సిందే

## నటి విద్యాబాలన్ అభిప్రాయం

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు– బెంగాళీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటును విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడిరచారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.



# ధీ మంచి టాలెంటెడ్ సింగర్: చిన్మయి పాజిటివ్ కితాబు



స్టార్ సింగర్ చిన్మయి మీద కోలీవుడ్‌లో కొన్నేళ్ల నుంచి సింగింగ్ అవకాశాలు, డబ్బింగ్ ఆఫర్లు ఇవ్వొద్దని అక్కడ బ్యాన్ ఉంది. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఆమెకు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇక తాజాగా 'థగ్ లైఫ్' చిత్రంలోనూ చిన్మయి పాట పాడిరది. ఆ పాటను తమిళంలో సింగర్ ధీ ఆలపించగా. తెలుగు, హిందీలో మాత్రం చిన్మయి పాడారు. అయితే థగ్ లైఫ్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో, సింగర్ ధీ అందుబాటులో లేక పోవడంతో ఆ పాటను తమిళ్ లో చిన్మయి పాడారు. ఆ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఇంత మంచి వాయిస్‌ని ఇన్ని రోజులు ఎలా మిస్ అయ్యారు.. ఆమె మీదున్న బ్యాన్‌ను తీసేయండని నెటిజన్లు కామెంట్లు– చేస్తూ వచ్చారు.. అయితే తాజాగా దీని మీద చిన్మయి స్పందించింది.. మా ఇద్దరి మధ్య రెజ్లింగ్ అన్నట్టుగా పోటీ–పెట్టి చూస్తున్నారు, అలా పోల్చాల్సిన అవసరం లేదు. ఎందుకంటే సింగర్ ధీకి చాలా ప్రత్యేకమైన వాయిస్. మున్ముందు ఫ్యూచర్‌లో వంద మంది చిన్మయిల్ని, శ్రేయా ఘోషాల్ని బీట్ చేస్తుంది' అంటూ పొగిడేసింది చిన్మయి. ప్రజంట్ ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఆవిర్భావంలో అపశృతి

- బాహాబాహికి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు
- ర్యాలీ నిర్వహించే విషయంలో తోపులాట
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు డోర్నకల్ మండలంలో ఉద్రిక్తలకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ పట్టణ కేంద్రంలోని ముత్యాలమ్మ గుడిసెంటర్ ఆవరణంలో జాతీయ జెండాతోపాటు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడే దూందాం కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ర్యాలీగా అటువైపు రావడం ఉద్రిక్తతకు దారితీసింది. తాము ఏర్పాటు చేసిన శిబిరం వద్ద నుంచి వెళ్ళ వద్దంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. ఇందుకు బీఆర్ఎస్ నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో తోపులాట జరిగింది. ఓ సమయంలో పరస్పర దాడులకు ఇరు పార్టీలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు స్పందించి బీఆర్ఎస్ ర్యాలీ సాఫీగా సాగేలా సహకరించారు. ర్యాలీ ప్రధాన రహదారిలో వెళ్లి కూడలీ ప్రారంభం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. దీంతో పట్టణ కేంద్రంలో ఓ గంట వరకు ఉద్రృక్త వాతావరణం నెలకొంది.

### వచ్చే ప్రభుత్వంలో నేను మంత్రిని : మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు తనను ఓడించి ఎమైన లాభం పడ్డారా అంటూ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రశ్నించారు. అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండానే స్థానిక ఎన్నికలకు సిద్ధమౌతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విషయాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని జోస్యం చెప్పారు. ఈ సారి తాను గెలిచి మంత్రి పదవి చేపట్టడం ఖాయమన్నారు. అప్పుడు తమ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారి పని పడతామంటూ హెచ్చరించారు. ఒక విధంగా పోలీసులకు స్ట్రాంగ్ కౌంటరే ఇచ్చారని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో బాలు నాయక్, బిక్షం రెడ్డి, కత్తెరశాల విద్యాసాగర్, బోస్ వెంకన్న, మధు, పాండు నాయక్, మన్యు, రమేష్, పోటు జనార్ధన్, యశోధర్, గౌస్, వీరన్న, చంటి, కాడెం ప్రశాంత్ గౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.





# కొండా లక్ష్మణ్ బాపూజీకి పుష్పాలంకరణ

### కొత్తవాడ గోపాలస్వామి జంక్షన్ లో నివాళులు

వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూడు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం బీసీ నేత కుసుమ సతీష్ ఆధ్వర్యంలో కొత్తవాడ గోపాలస్వామి జంక్షన్ లోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. బీసీ రాజ్యాధికార దిశగా తెలంగాణను ముందుకు తీసుకుపోయే శక్తి సామర్థ్యం జాతీయ పార్టీ అయిన బీజేపీ, నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమని ప్రకటించినట్టుగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికార దిశగా తీసుకపోతాయని ఆకాంక్షించారు.



# బల్దియాలో జెండా ఎగురవేసిన మేయర్

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దేవర కొండ విజయలక్ష్మి సురేందర్, కావేటి కవిత, ముష్కమల్ల అరుణ, పల్లం పద్మ, సురేష్ జోషి, మరుపల్ల రవి, అరుణ విక్టర్, భైరబోయిన ఉమా, గుండు చందన పూర్ణచందర్, నల్ల స్వరూపారాణి, చింతాకుల అనిల్ కుమార్, విజయ శ్రీ రజాలే, వేముల శ్రీనివాస్, జక్కుల రవీందర్ యాదవ్, ఇమ్మడి లోహిత, మానస రాంప్రసాద్, దిడ్డి కుమారస్వామి, బాల్నే సురేష్, తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ కమిషనరేట్‌లో..

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో రాణించిన సేవా పతకాలు అందుకున్న వారిని సీపీ అభినందించారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు సురేష్‌కుమార్, రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.




### కోర్టులో వేడుకలు..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణములో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలమైన తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్లు దుస్సా జనార్ధన్, బైరపాక జయాకర్, వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలుస సుధీర్, జనరల్ సెక్రటరీ డి.రమాకాంత్, వైస్ ప్రెసిడెంట్ మైదం జయపాల్, జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ శివప్రసాద్, లైబ్రరీ సెక్రటరీ కిశోర్ కుమార్, ట్రెజరర్ సిరుమల్ల అరుణ, 30 ఇయర్స్ సీనియర్ ఈసీ సిరబోయిన శ్రీనివాస్, 20 ఇయర్స్ సీనియర్ ఈసీ ఇజ్జగిరి సురేష్, ఈసీ మెంబర్లు మర్రి రాజు, మహేందర్, మేఘనాథ్, హనుమకొండ బార్ అసోసియేషన్ కమిటీ మెంబర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివనగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

### పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** శివనగర్ లోని మెట్ల బావి సమీపంలోని శ్రీ ధన మైసమ్మ దేవి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం, శివనగేశ్వర స్వామి శివలింగ ప్రతిష్టాపన, నందీశ్వరుడు, గణపతి ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు వెల్లడించారు. అనంతరం కమిటీ సభ్యుల సమక్షంలో వేద పండితులు ఆశీర్వచనాలతో దీవించి తీర్థప్రసాదాలు అందజేశారు.





### జెండా ఆవిష్కరణ..

జిల్లా ప్రజలకు తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు. ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, గడల కుమార్, పైర్ధ ఆనంద్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్, సీనియర్ నాయకులు మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బుద్ధ శ్రీనివాస్, నాయకులు చిలువేరు రాజేందర్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, కోమాకుల నాగరాజు, మార్త ఉషారాణి, కొంతం సంగీత్, కందుకూరి శ్రీనివాస్, గోదాసి అశ్విన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com